# భిక్షగాడు

రచన
'విశ్వశ్రీ'

అదొక నాలుగురోడ్ల కూడలి ప్రదేశం ఎన్నో, కార్లు లాంబ్రెట్టాలు, లారీలు, రిక్షాలు, సైకిళ్లూ రణగొణ ధ్వనితో అటు నిటు రయ్యిరయ్యిన దూసుకు పోతున్నాయి. అడ్డంవచ్చేవారిని తప్పించుకుంటూ, పందెం వేసుకొన్నట్లుగా సాగుతున్నాయి. వివిధ రకాలైన దుస్తులు ధరించి, అందంగా అలంకరించుకొని, తమ వయ్యారాన్నంతా నడకలో, ఠీవినంతా చూపుల్లో, చేష్టల్లో వ్యక్తపరుస్తున్నారు యువతులు. యువకులు 'టై' టి బే'లు అందంగా సర్దుకుంటూ సూటు నలగకుండ చూసుకొంటు 'స్టైల్, మెంటైన్' చేస్తున్నారు. ఎండ నిప్పులు చెరుగుతుంది, మిట్ట మధ్యాహ్న సమయం గావున కూడా కొద్దిగ వేస్తుంది. మధ్యం దిన మార్తాండుని తేజో కిరణాలు భవనాలపై పడి 'తళుక్' మంటున్నాయి.

ఒక పేవ్ మెంటుపై జీర్ణావస్థలో ఒక శరీరం చేతిలోని మట్టి పాత్రను ముందుకు చాస్తూ దీనాతిదీనంగా నోరువిప్పి 'బాబూ పైసా' 'అమ్మా పైసా' దిక్కులేని వాడ్ని కనికరం చూపించండి ఒక్క పైసా ధర్మముచేసి పుణ్యం కట్టుకోండి. ఈ దిక్కులేనివాడిపై జాలిచూపించండి. అయ్యా! అమ్మా—అంటూ ఒక చేతి కర్రతో తడుముకుంటూ మార్గం చూసుకొని, అడుక్కుంటుంది ముడతలు పడి వికృతంగా ఉన్న శరీరం. సన్నగా పొడుగా వుంది. ఎముకలుపైకి పొడుచుకు వచ్చి అస్థిపంజరానికి తనకూ భేదము ఏమీ లేదని ఋజువుచేస్తుంది లోతుకుపోయి వెన్నుకు అంటుకుపోయిన కడుపు. విపరీతంగా పెరిగి ఎండిపోయిన జుట్టు కళ్ళు లోతుకు పోయి, ఆ స్థానంలో నల్లని రెండు కాయలు వున్నాయి. దవడలు వికృతంగా వున్నాయి. ఎండి బీటలు వారిన పెదవులు, తడారిన నాలుక పెరిగిన గడ్డం, వంగిన నడుం, మెలిక చుట్టిన గుడ్డ పీలికలు పేలికలై నల్లగా కంపుకొడుతు అసహ్యం కలిగిస్తుంది. ఆ జీర్ణ శరీరానికి ఆ పేలికలు తప్ప మరేమి లేవు. పాదాలుకు అరిగి ముక్కలు నిర్దాక్షిణ్యంగా వూడిపోయి రాతిమట్టిలో కల్సి పోయాయి. అతడ్ని చూస్తూనే కొంతమంది అసహ్యించుకుంటున్నారు. మరి కొంతమంది దయదలచి పైసాయో రెండుపైసలో ధర్మం చేస్తున్నారు.

ఆ రోజు భిక్షగాడి మట్టిపాత్రలో డబ్బులు ఎక్కువ పడ్డాయి. అదేగంగం లాడిస్తూ ముందుకుసాగుతున్నాడు. చేతిపైకెత్తి 'టిక్ టిక్' మంటుంది. డబ్బుల గలగల నాదం ఒక లైటు స్తంభాని కానుకొని వున్న ఒక రౌడీ చెవిలో అమృత దేవత [illegible] మెల్లగా నడుస్తూ భిక్షగాడ్ని చేరి పాత్రలోని డబ్బులు చూసి ఒక్కక్షణం తటపటాయించి చటుక్కున ఆ మట్టిపాత్ర లాక్కుని పరుగు లంకించుకొన్నాడు.

అయ్యో! అయ్యో! నాడబ్బులు, నా డబ్బులు అని ఏడుస్తూ పరుగెత్తబోగా ఎలక్ట్రిక్ స్తంభానికి ఢీకొని బోర్లా పడిపోయి పేవ్ మెంటుని ఆలింగనం చేస్తూ స్పృహ కోల్పోయాడు. అది చూచిన ఒక రిద్దరు ఆ రౌడీకోసం పరుగెత్తగా వాడు అటునిటు రెండుసందులు తిరిగి కంటికి కనుపించకుండా మాయమయ్యాడు. బిక్షగాని దేహాన్ని పేవ్ మెంటు ప్రక్కగా చేర్చారెవరో మహానుభావులు, దయాస్వరూపులు. అసహ్యని విడనాడి ఆ శరీరాన్ని ముట్టుకొన్న జాలి నిండిన సహృదయులు. ఎవరో కాదు. తోటి బిక్షగాండ్రు. వారు తప్ప అంత కరుణాకటాక్ష వీక్షణాలను ఎవరు ప్రసరించగలరు. ఎవరిత్రోవ వారిదన్నట్లుగా మసిలేవారు. పుణ్యానికి పోయినా పాపం ఎదురవుతుందని తప్పుకు తిరిగే వారు, ఎవరి విషయమేమో తమకెందుకు? తమ సంగతేదో తమది. ఇదే ఈలోకం. ఒకరికి సహాయంచేద్దాం, నమ్ముదాం అనేవి వాళ్లహృదయాల్లో నివసించవు. కారణం? తోటివారు కూడా ఆ ప్రవర్తననే అలవర్చుకోవటం. ఎవరి స్వార్థం వారిది. ఎవరి విషయాలు వారివి, స్వార్థమే పరమార్థం దానికింకో అర్థం లేకుండా ప్రవర్తిస్తూ అనర్థాలను, ఆపదలను ఆహ్వానించే మనుష్యులు.

పాపం ఆ భిక్షగానిగతి? కొంతసేపటికి తేరుకొన్నాడు. మెల్లగా లేచాడు. తన దురదృష్టానికి నిందించుకొన్నాడు. తనకీ బ్రతుకు ప్రసాదించిన భగవంతుని ధూషించసాగాడు. ఆయ్యో! భగవంతుడా ఎందుకయ్యా ఇట్లాంటి బ్రతుకు నిచ్చావ్? ఎందుకీ జన్మ! ఏంచెయ్యమని? ఏం చేసినా దానికి అనర్థమే జరుగుతుంది. నే నెలా జీవించను? మూస్తుకొన్న డబ్బులకు కడుపునిండా తిండి తినటానికైనా నోచుకొని నా బ్రతుకెందుకు? లోకంలో జరిగే అన్యాయాలన్నీ ఈ భిక్షగాని పైనా? అనుభవించమని రుద్దటం న్యాయమా? ఆ చివరనుండి ఆ చివరకూ, శక్తి, చూపు, లేక పోయినప్పటికీ తిరిగి నాలుగుడబ్బులు నామట్టి పాత్ర నలంకరిస్తే అవి అనుభవించటానికైనా అర్హత లేదే! నా కూటివద్ద కూటిని కొట్టడం ధర్మమా? భిక్షగాడిపైనా ఈ అమానుష చర్య! వున్నవారివద్ద అయితే వారికిక పైసా నిండుతుంది. కాని అడుక్కునే నా నాలుగుడబ్బులకు అరగించే ఆహారం ఎలా నోటి కెక్కుతుంది? నుయ్యో [illegible]

టూరే ఏది నీదయ? ఇదేనా! చూపులు పోగొట్టావు. శక్తి పిండుకున్నావు, మట్టిచిప్ప, కర్రా చేతికిచ్చావు, తృప్తిగా అడుక్కొనైనా జీవించే నా జీవితాన్ని కష్టాల మయం చేస్తున్నావు. ఏం చెయ్యాలని ఉద్దేశించావ్? వెన్నుకంటిన నా కడుపుబాధ ఎవరు తీరుస్తారు. కన్నీరెవరార్పుతారు. వేదన నెవరుచల్లారుస్తారు, ఎవరికైనా పై యింతదయ. జన్మనిచ్చిన నీకేలేని దయ ఎవరికుంటుంది. కంటి కనిపించని దైవానివి నీకు దయ ఎలాగు లేదు. కానీ, కానీ, కంటి కగుపించే దైవం ఈ ప్రభుత్వానికీ దయలేదు. నయాపైసలు ముద్రించి మాకూడును కొంత పడగొట్టారే, నాల్గుకానులుపడితే అణా అయేది, నలుగురు దాతలతో అణా. ఇప్పుడో! ఆరుగురు దాతలు కావాలి. ఆరు నయాపైసలు అణా! హుం! ఏమిటయ్యా నీమాయ, నీవే ప్రోత్సహిస్తున్నావా ప్రభుత్వాన్ని, నయాపైసా లెక్కతేరాని మాకు ఏమిటీ పరీక్ష? దినదిన గండంలా మాకు ప్రాప్తిస్తుందే, అయ్యా, బాబు, అని నిదానంగా అరుస్తే చూడరు. చూసినా పైసావేయరు. వేసేవారుంటే వాళ్ళకిది నచ్చకూడదు! వాళ్ళకిది మామూలై పోతుందని, ప్రక్కవాళ్ళు అనేస్తారు. పైసా వేసి పుణ్యం కట్టుకుందామన్న తలంపేనా వీళ్ళ మెదడుల్లో పుట్టదా? జీవితంలో ఎన్నో అన్యాయాలు చేస్తారే, వాటిని కప్పుకోవటానికైనా ప్రయత్నించరు. మా బాధ నెవరూ చూడరుకదా? కానీ వేయరు. పైగా ఛీపో! శక్తిలేక పోయినప్పటికీ, దుక్కలాగున్నావ్ పోయేకాలమా? పనిచేసుకు బ్రతుగ్గూడదూ? అంటారు.

విలాస పురుషులు. త్రాగుడు, జూదం, వేశ్యలకు డబ్బు నాశనంచేసుకోవటమే వారు నేర్చుకున్నది. పాప పుణ్యాలు వాళ్ళకి అక్కరలేదు. డబ్బు విలువ తెలియని వారు. త్రాగుడే స్వర్గం, వేశ్యే జీవితం, జూదమే విలాసం, అనేవారాశించే పుణ్యాల్కు పని! హుం! ఎక్కడ దొరుకుతుంది? ఎవరిస్తారు? ప్లేట్లు మోసే వాడి వద్దనుండి, పెద్ద పెద్ద ఆఫీసర్లవరకూ పనే. కానీ దొరకదు, లేదు. ఆకొరత తీరదు. బాబూ ఏదైనా పని ........పోవయ్యా! పనిచేస్తాడట! పని! ఖాళీల్లేవు. మామూలు ఇవ్వందే పనెలా వస్తుందనుకున్నావ్? ఇవే పలుకులు. ఎవర్నడిగినా లేదన్నమాటే కాని, ఆదరించే వారులేరు. గొప్ప గొప్ప చదువులు చదువుకొన్నవాళ్లు సర్వర్లు, ప్యూన్స్, కూలీలు, ఇంక చదువు లేనివారిగతి? కుప్పలు, తెప్పలుగా డబ్బుపోసి 'డిగ్రీ' చదువులు చదివి, వాటిని వ్యర్థంగా వదిలివేస్తున్నారు. వాటికి విలువలేదు. 'లంచం'కే విలువ. దాని దాటి చెయ్యని డిగ్రీలు. నా బ్రతుకిలా ప్రసాదించే కంటే మరణం సృష్టించకూడదూ? ఆ మరణమే పదివేలు. క్రితం జన్మలో ఏ పాపంచేసానో, ఇలా అనుభవిస్తున్నాను. భగవాన్! ఎందుకు పుట్టించావు. అంటే! కష్టాలనుభవించటానికికంటావ్. అంతేనా! నీవు నిజంగా నిర్భయుడవు. నిన్ను ప్రార్థించటం తెలివి తక్కువ. నా రాలిపోయే జీవితానికింకా ఎన్ని కష్టా లెదుర్కోవాలో? వాటి ననుభవించేకంటె చావటంమేలు! చావటం మేలు!

అని పిచ్చిగా అరుస్తూ శరీరంలో శక్తి వుడికిపోయినప్పటికికీ, వున్నదాన్నికూడ గట్టుకొని పేవ్‌మెంటుకి కర్ర విసిరి వెర్రిగా, విసురుగా రోడ్డుపైకి పరుగెత్తాడు. తోటి బిక్షగాళ్ళు పట్టుకోబోయారు. అప్పటికే ఆలస్యమయింది: రివ్వున దూసుకువచ్చి నల్లని ప్లియత్ కారు యమదూతలావచ్చి భిక్షగాని ప్రాణాలను తీసుకొని మాయమయింది. పైనుండిపోయిన కారు ముందు, పెద్ద అరుపుతో కుప్పలా క్రిందకూలి ముద్దగా మారిపోయాడు భిక్షగాడు. ఎర్రని రక్తం మధ్య మాంసముద్ద. వికృతంగా వుందా దృశ్యం. పండుటాకు రాలిపోయింది. జీవితంలో ఎదురయ్యే ఎదురవబోయే కష్టనష్టాలనుండి పోయిగాని ముక్తినొంది ఎటనో విహరిస్తున్నాడు. అదే సుఖమని తలచి దాన్నే వరించాడు. ఆత్మహత్య మహా పాపమని ఉద్రేక, విరక్తులలో మరచి పాపాన్నే పొందాడు. చుట్టూ చాలమంది ప్రోగయి 'పాపం' ఎవరో భిక్షగాడు అన్నారు. ప్రక్కనే 'పాపం' అని వీళ్ళయందు జాలి చూపకండి, వాళ్ళకిది పరిపాటే. గ్రుడ్డిగా రోడ్డు మధ్యకు రావటం, ప్రాణా లర్పించటం అన్నారు మరెవ్వరో.

కొంత మందాశవాన్ని రోడ్డు ప్రక్కగా లాగేసారు. నిర్దాక్షిణ్యంగా రాబందులూ కుక్కలూ, కాకులూ, దాన్ని పొడుస్తూ తినసాగాయి. హృదయ విదారకంగా వుందా దృశ్యం చూసేవారికి.

